
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ ఆదివారం 23-11-2025 సంపుటి : 1 సంచిక : 80 ఎడిటర్ : కుమార్ పేజీలు : 4 వెల రు : 4/-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## అనధికారికంగా ఇసుక అక్రమ రవాణా!?





**- కోట్లు ఆర్జిస్తున్న వ్యాపారులు!?**
**- కూటమి నేతల అండ దండలతో రెచ్చిపోతున్న వ్యాపారులు!?**
**- తాహసిల్దార్ కను సన్నాల్లో ఇసుక రీచ్‌లు!??**
**- తహసిల్దార్ పోలీస్ స్టేషన్ ల ఎదురుగానే రవాణా!?**
**- నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరిస్తున్న అధికారులు?**

**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

ఉచిత ఇసుక పేరుతో అక్రమార్కులు కోట్లాది రూపాయలు ఆర్జిస్తూ జేబులో నింపుకుంటున్న సంఘటన అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలో చోటుచేసుకుంది. రాజకీయ నేతల అండదండలతో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను జెసిబి లతో తీసి డాక్టర్ల ద్వారా దర్జాగా తరలించకపోయి విక్రయిస్తూ జేబులో నింపుకుంటున్న సంఘటన జగమెరిగిన సత్యం.అనకాపల్లి జిల్లా చోడవరం మండలం లోని సామనాపల్లి పల్లి,గజపతినగరం, గవరవరం, జుత్తాడా, తో పాటు మరికొన్ని గ్రామాలు నది పరివాహ ప్రాంతం అవడం వలన తరచూ ఇక్కడ ఇసుక లభిస్తుంది. ఇదే అదునుగా కొంతమంది ఇసుక వ్యాపారం చేసి కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి రావలసిన సొమ్మును ఇసుక అక్రమార్కులు కాజేస్తున్నారు, అయితే ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ అడ్డం పెట్టుకొని రెవిన్యూ అధికారులకు తెలిసిన స్థానిక వీఆర్వోలు చూసి చూడనట్లు

వదిలేస్తుండడంతోఅక్రమార్కులు జంకు బొంకు లేకుండా దర్జాగా రహదారులు వేసి మరి డాక్టర్ల ద్వారా ఇసుకను తరలించి విక్రయించి తమ గల్లా పెట్టెలు నింపుకుంటున్నారు. అయితే ఇసుక రీచ్ లు స్థానిక తాహసిల్దార్ కనుసన్నల్లో జరుగుతుందని పలు ఆరోపణలు లేకపోలేదు.అయితే తాహసిల్దార్ కి విఆర్ఓకి ప్రతినెల ముడుపులు ఇస్తున్నామని, అలాగే పోలీస్ స్టేషన్ కూడా ప్రతినెల మామూలు కడుతున్నామని, ఎవరు వచ్చినా ఏమి చేయలేరని ఇసుక రవాణా దారులు చెప్పడం గమనార్హం. కొంతమంది ప్రముఖ మీడియా ప్రతినిధులు సైతం అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రిచ్ లు ఏర్పాటు చేసి వాగులు వంకలు నదీ ప్రాంతాల్లో భారీ గుంతలు ఏర్పాటు చేసి ప్రమాద భరితంగా చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. కొన్ని చోట్ల నదుల ఒడ్డు నగల చెట్లను సైతం తొలగించి జెసిబి తో రహదారులు ఏర్పాటు చేసి ఇసుకను రోజు పదుల కొద్ది ట్రాక్టర్ల ద్వారా తరలించకపోయే విక్రయిస్తున్నారు. నదుల నుండి ఒడ్డుకు తీసుకువచ్చి గుప్పలు గుప్పలుగా వేసి లారీలకు సైతం విక్రయిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఒక్కొక్క ట్రాక్టర్ లోడ్ కు 2500 వరకు నది పరివాహక ప్రాంతంలో విక్రయిస్తున్నారని అది ఇతర ప్రాంతాలకు తరలించి మూడు వేల నుండి 4వేల వరకు టాక్టర్ లోడ్ విక్రయిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. జిల్లా కేంద్రానికి సుమారు 19 కిలోమీటర్ల దూరంలో ఉన్న చోడవరం మండలంలో ఇంత బహిరంగంగా విచ్చలవిడిగా ఇసుక వ్యాపారం జరుగుతున్న సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంలో సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రాంతంలో ఉన్న చోటామోటా నేతలతో పాటు బడా నేతలు సైతం ఈ ఇసుక వ్యాపారులకు పూర్తిస్థాయి సహాయ సహకారాలు అందిస్తూ వారి వద్ద కొంత ఆశిస్తున్నారని అందుకే వారిని పట్టించుకోవడం లేదని అభిప్రాయాలు లేకపోలేదు. సామాన్యుడికి ఉచితంగా ఇసుక అందించాలని ప్రభుత్వం చెబుతుంటే అదే సామాన్యుడు ఇసుకను కొనుక్కోలేని పరిస్థితి ప్రస్తుతం చోడవరం మండలంలో నెలకొంది. పట్టపగలు బహిరంగంగా చోడవరం పోలీస్ స్టేషన్ తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలింపు వెళ్తున్న పట్టించుకోకపోవడం చూస్తుంటే అధికారులు ప్రజాప్రతినిధులు అక్రమార్కులకు ఏ విధంగా సహకరిస్తున్నారో ఇట్టే అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. ఇటువంటి అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రజలకు తెలియజేసే విధంగా పాటు పడాల్సిన కొంతమంది మీడియా ప్రతినిధులు సైతం అక్రమార్కులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వారిచ్చే తాయిలాలకు లొంగి కథనాలు సైతం ప్రచురితం చేయడం లేదనే అభిప్రాయాలు లేకపోలేదు. ఇంత జరుగుతున్నా అధికారులు కానీ ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు సైతం స్పందించకపోవడం లో ఆంతర్యం అంత చిక్కడం లేదు. ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు మీడియా ప్రతినిధులు స్పందిస్తారా లేక అక్రమార్కులకు సహకరిస్తారా అన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.

## విద్యుత్ సమస్యలు తక్షణ పరిష్కరించండి





**- ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

**కనిగిరి ప్రజలకి చేరువ ప్రతినిధి**

కనిగిరి నియోజకవర్గంలో ఏర్పడుతున్న విద్యుత్ సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని తక్షణ పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక అమరావతి గ్రౌండ్స్‌లో విద్యుత్ శాఖ కన్స్ట్రక్షన్ మరియు స్థానిక ఆపరేషన్ అధికారులతో

నియోజకవర్గంలో సుమారు 95 కోట్ల రూపాయలతో ఆర్ డి ఎస్ ఎస్ పథకం క్రింద చేబడుతున్న అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా ప్రస్తుతం జరుగుతున్న పనులను త్వరిత గతిన మరింత నాణ్యతతో నిర్వహించి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా ఉన్న విద్యుత్ లైన్లు, స్తంభాలు లేదా మరమ్మతులు అవసరమైన ప్రాంతాలు ఉంటే వాటిని వెంటనే గుర్తించి ఆలస్యం చేయకుండా మార్పులు చేపట్టాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరియు కాలనీలలో పాడైన స్తంబాలు, కేబుల్ వైర్ల మార్పిడికి వెంటనే అధిక ప్రాధాన్యాతనిచ్చి ప్రజలకు ప్రమాదాలు లేకుండా సురక్షిత విద్యుత్ అందించాలని ఆదేశించారు.రోడ్ల మధ్య అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలు, విరిగిపోయిన స్తంభాలు, విద్యుత్ లైన్ల వల్ల ప్రమాద అవకాశాలు ఉన్న ప్రాంతాలు వంటి వాటిని అత్యవసరంగా తొలగించాలన్నారు. విద్యుత్ సిబ్బంది కొరత ఉన్న ప్రాంతాల్లో కొత్త సిబ్బందిని నియమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు ఏవైనా సమస్యలు వస్తే వాటిని పరిధిలో గలవి వెంటనే పరిష్కరించాలి. పరిష్కరించలేని పరిస్థితిలో ఉన్నతాధికారులకు నివేదించి ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సమస్యలను తీర్చాలి.

అవసరం అయితే ఇతర శాఖలతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ కట్టా వెంకటేశ్వర్లు, ఈ ఈ ఉమా కాంత్, కన్స్ట్రక్షన్ ఈ ఈ నాగేశ్వరరావు, ఏ డి ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## రవాణా భద్రతపై అవగాహన



**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో శనివారం రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రమణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మీ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రతి పౌరుడు యొక్క ముఖ్యమైన బాధ్యత అని రహదారి భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించిన యడల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా బైక్ నడిపే వాళ్ళు ఓవర్ స్పీడ్ చేయవద్దని డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న తర్వాతే వాహనములను నడుపవలెనని, ప్రతి ఒక్క డ్రైవర్ సోదరుడు మీరు డ్రైవింగ్ కి వెళ్ళేటప్పుడు గాని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు గాని మీరు మీ యొక్క కుటుంబాన్ని గుర్తు చేసుకోండి అని అదేవిధంగా మీ యొక్క డ్రైవింగ్ డాష్ బోర్డు నందు మీ ఫ్యామిలీ ఫోటో పెట్టుకోండి అందిచూసినప్పుడన్న మీరు జాగ్రత్తగా డ్రైవ్ చెయ్యగలరు అని తెలియచేశారు. అదేవిధంగా ఇటీవల కందుకూరు నియోజకవర్గ పరిధిలో రోడ్డు ప్రమాదములలో ఎక్కువ శాతం ఓవర్ స్పీడ్ వల్ల యువత ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని తెలియచేశారు. రోడ్డు భద్రత అంటే ప్రమాదాలను నివారించడం రహదారి వినియోగదారులను సురక్షితంగా ఉంచడం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 240 కేజీల గంజాయి పట్టుకున్న చోడవరం పోలీసులు.

**- అనకాపల్లి డిఎస్పి ఎం శ్రావణి**



**చోడవరం ప్రజలకి చేరువ ప్రతినిధి**

చోడవరం స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణాపై విశ్వసనీయ మైన ముందస్తు సమాచారం రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారన్నారు. ఆదేశాల మేరకు సిబ్బందితో కలిసి శుక్రవారం సాయంత్రం బి. ఎన్. రోడ్డులో చోడవరం శివారు హెూండా షోరూం వద్ద పోలీసులు మధ్యవర్తులు సమక్షంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా వడ్డాది వైపు నుంచి గోల్డ్ హెూండా సిటీ కారు సాధారణ పౌరులను గుద్దుకుంటూ, పోలీసులను,..చంపి తప్పించుకోవాలి అనే ఉద్దేశంతో రాజస్థాన్ కి చెందిన ఇద్దరు యువకులు 240 కేజీలు గంజాయితో సినీ ఫకీలు చేజ్ చేస్తూ చోడవరం శివారున హెూండా షోరూం వద్ద విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఢీకొట్టారన్నారు. రాజస్థాన్ తీసుకుపోవటకు చోడవరం బి.ఎన్ రోడ్డులో బీభత్సం సృష్టించారని తెలియజేశారు. ఇద్దరు సాధారణ పౌరులను ఢీ కొట్టి, ట్రాన్ఫారం కలిగిన విద్యుత్ స్తంభాన్ని ఢీకొని కార్ ఆగింది అని డి.ఎస్.పి తెలిపారు. ఈ పాత్రికేయ సమావేశంల్లో చోడవరం సీఐ అప్పలరాజు, కొత్తకోట సిఐ కోటేశ్వరరావు కే కోటపాడు చోడవరం దేవరాపల్లి మాడుగుల చెందిన సబ్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు

## రవాణా భద్రతపై అవగాహన

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**

కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి కార్యాలయంలో శనివారం రహదారి భద్రత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు ప్రాంతీయ రమణా శాఖ అధికారి టీవీయన్ లక్ష్మీ మాట్లాడుతూ రహదారి భద్రత అనేది ప్రతి పౌరుడు యొక్క ముఖ్యమైన బాధ్యత అని రహదారి భద్రత నియమాలను తూచా తప్పకుండా పాటించిన యడల ఎటువంటి ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని తెలియజేశారు. ముఖ్యంగా బైక్ నడిపే వాళ్ళు ఓవర్ స్పీడ్ చేయవద్దని డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉన్న తర్వాతే వాహనములను నడుపవలెనని, ప్రతి ఒక్క డ్రైవర్ సోదరుడు మీరు డ్రైవింగ్ కి వెళ్ళేటప్పుడు గాని డ్రైవింగ్ చేస్తున్నప్పుడు గాని మీరు మీ యొక్క కుటుంబాన్ని గుర్తు చేసుకోండి అని అదేవిధంగా మీ యొక్క డ్రైవింగ్ డాష్ బోర్డు నందు మీ ఫ్యామిలీ ఫోటో పెట్టుకోండి అందిచూసినప్పుడన్న మీరు జాగ్రత్తగా డ్రైవ్ చెయ్యగలరు అని తెలియచేశారు. అదేవిధంగా ఇటీవల కందుకూరు నియోజకవర్గ పరిధిలో రోడ్డు ప్రమాదములలో ఎక్కువ శాతం ఓవర్ స్పీడ్ వల్ల యువత ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమని తెలియచేశారు. రోడ్డు భద్రత అంటే ప్రమాదాలను నివారించడం రహదారి వినియోగదారులను సురక్షితంగా ఉంచడం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా కందుకూరు ఎంవిఐ జె అనిల్ కుమార్ రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి : రాష్ట్రమంత్రి స్వామి






**మహిళలనుపారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం లక్ష్యం : మారి టైం పోర్ట్ చైర్మన్ సత్య**

**- రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు**

**- ప్రకాశం జిల్లా కొండపిలో డ్వాక్రా మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ చేసిన మంత్రి డా.స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య**

కొండేపి : ప్రజలకి చేరువ

మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శనివారం నాడు ప్రకాశం జిల్లా కొండపిలో వెలుగు ఆధ్వర్యంలో మహిళలకు మెగా రుణమేళా యూనిట్లు పంపిణీ కార్యక్రమంలో మంత్రి డా.స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపి, జరుగుమల్లి, మర్రిపూడి మండలాలకు చెందిన మహిళలకు రూ. 24 కోట్ల 15 లక్షల విలువైన చెక్కులు, రుణ యూనిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా...మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి మాట్లాడుతూ....మహిళల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్వాక్రా మహిళలకు రుణాలు, స్వయం ఉపాధి కల్పిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారు. జిల్లాలో డ్వాక్రా మహిళల సొమ్ము దుర్వినియోగం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాం. మహిళల్ని పారిశ్రామికవేత్తలుగా తయారు చేయాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం.మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం శిక్షణా కార్యక్రమాలు, రుణాలు, సంక్షేమ పథకాలు అందిస్తోంది. ఎస్సి కార్పోరేషన్ ద్వారా సబ్సిడికి మహిళలకు ఈ ఆటోలు ఇచ్చాం. మహిళల కోసం దీపం, స్త్రీ శక్తి, తల్లికి వందనం వంటి సూపర్ సిక్స్ అన్ని హామీలు అమలు చేస్తున్నాం. రాజకీయాలకతీతంగా అర్హులైన మహిళలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ప్రజల భాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యం

దేవరాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి

గంజాయి నిర్మూలనలో కూటమి ప్రభుత్వం వైఫల్యం! ప్రజలు బాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యమని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న పేర్కొన్నారు. శనివారం అయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ సెంట్రల్ జైలు కెపాసిటీ సుమారుగా 1300 మంది కాగా, అక్కడ 2000 మందికి పైగా. ఖైదీలు ఉన్నారు. అందులో 950 మందికి పైబడి గంజాయి కేసుల్లో అరెస్ట్ అయిన వారు అత్యదిక మంది అమాయక గిరిజనులే ఉన్నారు దీనిని బట్టి గంజాయిని ఏ స్థాయిలో పండించి ఇతర ప్రాంతాలకు రవాణా, చేస్తున్నారో అర్థమౌతుంది. ఈకాలంలో ఆంధ్ర రాష్ట్రంలో గంజాయి అంశం ప్రధాన ఎజెండాగా ముందు కొచ్చింది పోలీసులు కూడా అవగాహన కల్పించాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు

హెూమంత్రి సైతం గంజాయి పై ఉక్కు పాదం మోపు తామని ప్రకటించారు కూటమి ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత పూర్తిగా అమలుకు నోచు కోవడం లేదు గంజాయి మీద యుద్ధం పేరుతో కూటమి ప్రభుత్వం 100 రోజుల ప్రణాళిక కూడా ప్రకటించింది.ఏజెన్సీలో పెద్ద ఎత్తున గంజాయి తోటలు వరికి కుప్పలు వేసి తగల బెట్టి నట్లు అక్కడ అక్కడ ప్రచారం చేసారు, తరువాత ఆ విషయాన్నే విస్మరిం చారు నేటి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రణాళికను పక్కాగా అమలు చేసి గంజా యిని నియంత్రించే విధంగా కార్యాచరణ ఉండాలి. మాదక ద్రవ్యాల మత్తుకు యువత బానిస అవు తోంది గతం కంటే విద్యాలాయల్లో మరింత పెరుగుతుంది.దీనిని నిర్మూ లించాల్సిన బాధ్యత ప్రభుత్వాలరే.స్వయానా కేంద్ర హెూంమంత్రి అమిత్ షా 2022 డిసెంబర్లో ఇదే విషయాన్ని ప్రకటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే ఏకోన్ముఖంగా మాదక ద్రవ్యాలను నియంత్రించడంలో చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు! దానికి కావాల్సిన ప్రజా ప్రణాళికను సిద్ధం చేసి ప్రజలను భాగస్వామ్యం చేయడం ద్వారా నియంత్రణ చేయ వచ్చు డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం మోపాలి,మాదక ద్రవ్యాల ముఠాలు అంతర్ రాష్ట్రాల కు సంబంధించినవి. పాలకుల ఉదా సీనత కారణంగా అవి తమ పనులను యథేచ్ఛగా చేసుకు పోతున్నాయి.కట్టడి చేయాల్సిన ప్రభుత్వ యంత్రాంగం సక్రమంగా వ్యవహరించక పోవడంతో వాటి వ్యాపార సామ్రాజ్య విస్తరణకు అడ్డు అదువు లేకుండా పోతున్నది. గంజాయి పంటను ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దు ప్రాంతంలో పండిస్తున్నారు. అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాలు విత్తనాల సప్లయి. పెట్టు బదులు, వ్యాపారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నాయి. పాలకులు చిత్త శుద్ధితో, గిరిజన ప్రజలను భాగస్వామ్యం తోనే గంజాయిని అరికట్టడం సాధ్యమౌతుంది. గంజాయి సమస్య సామాజిక సమస్య. దీని మూలంగా అమాయక గిరిజనులు తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసు కుంటున్నారు. ప్రశాంత మైన ఏజెన్సీ ప్రాంతంలో ఎందుకు గంజాయి వైపు వెళ్తున్నారు? ఒక వైపున గిరిజన ప్రాంతంలో పండిస్తున్న కాఫీ వంటను జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కీర్తిస్తున్నాయి. మరొక వైపు ప్రకృతి వ్యవసాయానికి ఈప్రాంతం కేంద్ర బిందువుగా వుండేది. ఇక్కడ మిరియాలు, పసుపు, ఆపరాలు, వలెసలు వంటివి పండించుకొని జీవించేవారు. అలాంటి ప్రశాంతమైన ప్రాంతంలో అమాయక గిరిజనులు సాగు చేస్తున్న గంజాయి వైపు ఎందుకు వెళ్తున్నారో కారణాలు విశ్లేషించాలి. ఏజెన్సీలో ప్రతి ఏడాది గంజాయి సాగు విస్తీర్ణం పెరుగుతున్నది. సుమారు ప్రస్తుతం 19 వేల ఎకరాలలో గంజాయి సాగు అవుతున్నదని అధికారులు చెబుతున్నారు. తక్కువ శ్రమతో ఎక్కువ డబ్బులు సంపా దించవచ్చున్న ఆశ చూపి అటు వైపు మళ్ళించడం జరుగు తున్నది. వేల ఎకరాల సాగుకు పెట్టుబడులు ఎక్కడి నుండి వస్తు న్నాయన్నది పెద్ద ప్రశ్న గంజాయి పౌడర్, లిక్విడ్, చాక్లెట్ రూపంలో అమ్ముడవు తున్నది. గంజాయిని గిరిజనుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి వ్యాపా రులు కోట్లాది రూపాయల లాభాలు ఆర్జి స్తున్నారు. గంజాయి అమ్మకాల్లో గిరిజన యువతను ఉపయోగించుకుంటున్నారు. డబ్బుకు ఆశపడి నిరుద్యోగ యువత పోలీసు లకు అడ్డంగా దొరికి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. పోర్టు, రైల్వే, బస్సు, కారు, మోటారు సైకళ్లు మీద రవాణా అవుతున్నాయి. పుట్టిన రోజు వేడుకల నుండి పబ్బుల వరకు ఈ మహమ్మారి విస్తరించింది. చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు దీనికి బానిసల అవుతున్నారు . వీటిని రవాణా చేసే విలాసవంతమైన వాహనాల నుండి సాధారణ వాహనాల వరకు సీజ్ చేయడంతో అవి పోలీస్ స్టేషన్లలో మగ్గుతున్నాయి. చివరికి అంతర్ రాష్ట్ర ముఠాల మధ్య తుపాకీ కాల్పులు జరిగిన ఉదంతాలు కూడా ఉన్నాయి. దాదాపు 35 వేల కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతోందని అంచనా, ఎకరాకు 4000 మొక్కలు వేస్తే 1000 కిలో గంజాయి వస్తోంది.



రూ. 5 లక్షల పెట్టుబడి పెడితే రూ.50 లక్షలు వరకు బాభాలు వస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి.1961లో నార్కోటిక్ డ్రగ్స్ పై జరిగిన సమావేశంలో భారత ప్రభుత్వం కూడా గంజాయి వంట సాగును కూడా ఒక నేరంగా చూడాలని పేర్కొంది. అందులో భాగంగానే 1965 లో హెరాయిన్, కొకైన్, గంజాయి పంటలను మాదక ద్రవ్య నియంత్రణ చట్టం పరిధి లోకి (ఎన్ఎపిఎస్) తీసుకొచ్చారు.ఉత్పత్తి రవాణా, అమ్మకం చట్ట విరుద్ధమని పేర్కొన్నారు. ఇందులో సెక్షన్ 20 ప్రకారం అక్రమంగా సాగు చేస్తే 10 సంవత్సరాలు కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా చెల్లించాలి. ఈమాదక ద్రవ్యాల నియంత్రణ చట్టం సాధారణ గిరిజనులకు తెలియక పోవడంతో ఆచట్టంలో ఆనేక సెక్షన్లను ఉపయోగించి అమాయక గిరిజనులు జైలు పాలౌతున్నారు. డబ్బు ఉన్న బడా బాబులు మాత్రం హైకోర్టుకి వెళ్ళి బెయిల్ తీసుకొని దర్జాగా తిరుగుతున్నారు. ఇదే వ్యాపారులో స్థిర పడి విస్తరి స్తున్నవారు కూడా ఉన్నారు. ఉత్తరాఖండ్లో కూడా గౌడ దేశంలో ప్రభుత్వ పరాలతో సాగు చేస్తున్నారు. ఉత్తరప్రదేశ్, జమ్ము కాశ్మీర్, మణిపూర్ రాష్ట్రాల్లో పరిశోధన అవసరాల కోసం స్వల్ప విస్తీర్ణంలో గంజాయి సాగుకు అనుమతులున్నాయి. ఏ అనుమతులు లేని ఆంధ్ర రాష్ట్రంలో విచ్చలవిడిగా సాగు జరుగుతు సువంచే వ్యాపారులు, రాజకీయ నాయకులు, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతోనే సాధ్యమని ప్రజల్లో గట్టి నమ్మకం. ఇది ఒక్క రోజులో అయింది కాదు.సంవత్సరాల తరబడి ప్రభుత్వాలు ఉదాసీనంగా వుండం వలన వేలాది ఎకరాలకు గంజాయి విస్తరించింది. ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛం దంగా గంజాయి సాగుని అరికట్టాలి. సమగ్ర దృక్పథంతో ప్రజల సంపూర్ణ భాగ స్వామ్యం తోనే గంజాయి సాగు నియంత్రణ సాధ్యం. ప్రభుత్వం గతంలో ప్రకటించిన 100 %ఎంశీ% కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలి. గంజాయి పంటలు లేకుండా చేయాలంటే ప్రభుత్వం ప్రకటించిన కార్యాచరణలో అమాయక గిరిజనులను భాగస్వాములను చేయాలి. గంజాయి పండిస్తున్న చోట ప్రత్యామ్నాయ వంటల వైపు ప్రజలను మళ్లించాలి. సంపూర్ణ సాగుకు కావాల్సిన విత్తనాలు ఇవ్వాలి. పంటలకు నీరు అందించాలి. పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి మార్కెట్ సౌకర్యం కల్పించాలి. ఇవి జరగాలంటే ముందుగా ప్రభుత్వ విధానాలలో మార్పు రావాలి, దీంతో పాటు గ్రామ స్థాయిలో వ్యవసాయ, ఆర్టీ కల్చర్, సెరికల్చర్ వంటి న్నింటిని అనుసంధానం చేయాలి. యువతకు ఉపాధి మార్గాలు కల్పించాలి. ప్రత్యేకంగా స్కిల్ డవలాప్ మేంటు సంస్థలు పెట్టాలి దీనిని ప్రత్యేక సామాజిక అంశంగా తీసుకొని చిత్తశు ద్ధితో వ్యవహరిస్తే పరిష్కార మార్గాలు లభిస్తాయి దీనికి తోడు ప్రజలు బాగస్వామ్య చేయడం ద్వారానే ఇది సాధ్యమౌతుంది ఆ దిశగా ప్రభుత్వ చేయాలి. అలాకాకుండా గంజాయి పై ఉక్క పాదం మోపుతామని అవగాహన కల్పిస్తున్నామని ఉత్తిమాటలు పాలకులు చెప్పడంలో అర్థం లేదని గ్రహించాలి ప్రజలు బాగస్వామ్యం లేకుండా గంజాయి నిర్మూలించడం అసాధ్యమని పాలకుల అదికారులు గ్రహించాలన్నారు.

# ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఘనంగా ప్రజలకి చేరువ సత్కరించిన ముస్లిం పెద్దలు




కందుకూరు : ప్రజలకి చేరువ

తాను ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో కీలకపాత్ర వహించిన ముస్లిం మైనారిటీల సంక్షేమానికి అన్ని విధాలా కట్టుబడి ఉన్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇమామ్, మోసాన్ లకు 90 కోట్ల రూపాయల గౌరవ వేతనం విడుదల చేసిన నేపథ్యంలో, కందుకూరు నియోజకవర్గానికి చెందిన ముస్లిం సోదరులు, మత పెద్దలు ఎమ్మెల్యే నాగేశ్వరావు ని స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇమామ్, మోసాన్ లకు గౌరవ వేతనం ఇచ్చే కార్యక్రమాన్ని 2014లో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమల్లోకి తెచ్చారని గుర్తు చేశారు. కందుకూరులో తాను విజయం సాధించడంలో మైనార్టీ సోదరులందరూ ఎంతో కష్టపడ్డారని, వారిని తాను ఎప్పుడు మరిచిపోనని ఎమ్మెల్యే అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఏ ముస్లిం సోదరుడు వచ్చినా, ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం సిఫార్సు చేస్తున్నారని చెప్పారు, పట్టణంలోని కోటకట్ట వీధిలో కబరస్తాన్ అభివృద్ధికి 25 లక్షలతో త్వరలో పనులు చేపట్టబోతున్నట్లు వెల్లడించారు. అలాగే కూటమి ప్రభుత్వం వచ్చాక సుందరయ్య నగర్ లో ఇంటింటికి తాగునీటి కొళాయి ఏర్పాటు చేశామన్నారు. అన్ని వీధులు సి.సి రోడ్లుగా మార్చేందుకు ప్రతిపాదనలు తయారు చేశామని ఎమ్మెల్యే చెప్పారు. లింగసముద్రం మండలం పెదపవనిలో ముస్లిం మైనార్టీలకు సంబంధించిన స్థలం ఆక్రమణకు గురైతే, స్థానిక ముస్లిం సోదరుల అవసరాల మేరకు ఆ స్థలాన్ని సర్వే చేసి చుట్టూ ఫెన్సింగ్ వేయించామని చెప్పారు. కందుకూరు పట్టణంలో ముస్లిం జనాభా దామాషా ప్రకారం రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కౌన్సిలర్ సీట్లు కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, పార్టీ నాయకులు షేక్ రూబీ, షేక్ మున్నా, షేక్ సలాం, షేక్ ఫిరోజ్, ముస్లిం మైనార్టీ జాయింట్ సెక్రెటరీ సయ్యద్ నశీర్,షేక్ ఖాదర్బాషా, జియవుద్దీన్,సయ్యద్ మూస, సయ్యద్ అస్మతుల్లా, షేక్ సలీం, షేక్ గౌస్ బాషా, సయ్యద్ ముస్తాక్, షేక్ సుభాని,గౌస్ బాషా, భాష,ఖుదుస్, సయ్యద్ జహీర్, హఫీజ్,నాయబ్ రసూల్,షేక్ నజీర్ భాష, కాలేశా,షేక్ రఫీ, షేక్ వలిభాష, ఆరిఫ్, రహమతుల్లా,అన్ని మసీదుల అధ్యక్షులు మరియు ఇమామ్, మౌజన్ పాల్గొన్నారు.

## దక్షిణ అండమాన్ సముద్రంలో అల్పపీడనం..

అమరావతి: మలక్కా- దక్షిణ అండమాన్ సముద్రం మధ్య అల్పపీడనం ఏర్పడింది. ఇది పశ్చిమ వాయవ్య దిశగా ప్రయాణించి ఈ నెల 24న ఆగ్నేయ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వాయుగుండం మరింత బలపడే సూచనలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేశారు.

# గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికే స్వామిత్వ కార్యక్రమం

*రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వామిత్వ కార్యక్రమం*

*ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం అభినందనీయం*

*స్వామిత్వ సర్వే రికార్డు శాశ్వతం, దీని వల్ల భవిష్యత్తులో భూవివాదాలకు తావుండదు*

*ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 18 నెలల్లోనే అమలు చేస్తున్నాం*

*సింగరాయకొండ మండలం మూలగుంటపాడులో స్వామిత్వ గ్రామ సభలో పాల్గొన్న మంత్రి డీఎస్ బీవీ స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య*

**సింగరాయకొండ : ప్రజలకి చేరువ**

స్వామిత్వ సర్వేతో గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సింగరాయకొండ మండలం మూలగుంటపాడు





గ్రామంలో ఏర్పాటుచేసిన స్వమిత్వ ప్రత్యేక గ్రామ సభలో మంత్రి . డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, మాల కార్పోరేషన్ చైర్మన్ డా. విజయకుమార్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...రీ సర్వే చేసి గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం స్వమిత్వ పథకాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. మన రాష్ట్రంలో 5846 గ్రామాల్లో స్వమిత్వ కార్యక్రమం చేపట్టగా, ఇప్పటికి 4440 గ్రామాల్లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం అమలులో ప్రకాశం జిల్లా రాష్ట్రంలో 4వ స్థానంలో ఉండటం జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సింగరాయకొండ మండలంలో 5 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారన్నారు. ఈ రీ సర్వే వలన గ్రామాలలోని భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. స్వామిత్వ సర్వే ద్వారా రెవిన్యూ సిబ్బంది తయారు చేసే రికార్డు శాశ్వతమైనదని, భవిష్యత్తు కాలంలో ఎలాంటి భూవివాదాలకు తావుండదని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో భాగస్వాములు అయి సహకరించినందుకు గ్రామ ప్రజలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తూ ప్రజల సంక్షేమమే లక్ష్యంతో పనిచేస్తున్నదన్నారు. గత ప్రభుత్వ కాలంలో అన్నా క్యాంటిన్ లను మూసి వేయడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పడిన తరువాత తిరిగి అన్నా క్యాంటిన్లను తెరిపించడం జరిగిందన్నారు. తల్లికి వందనం కార్యక్రమం క్రింద ఎంత మంది పిల్లలు చదువుకుంటుంటే అంత మందికి ఆర్ధిక సహాయం అందించడం జరుగుచున్నదన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు అన్నదాత సుఖీభవ కింద ఇప్పటికే రూ.14 వేలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన రూ.6 వేలు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, పేదల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి వుందని మంత్రి తెలిపారు.

రాష్ట్ర మ్యారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ... స్థిరాస్తి వివాదాలను పరిష్కరించి హక్కులను స్పష్టం చేసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. ఇచ్చిన హామీ మేరకు మూలగుంటపాడు గ్రామంలో 108 సర్వే నెంబర్ విషయంలో నెలకొన్న సమస్యకు ఈ పథకంలో భాగంగా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. యజమానులకు భూములపై స్పష్టమైన హక్కులను కల్పించామన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే స్థిరాస్తికి సంబంధించిన వివరాలు సమగ్రంగా ఉండాలని, ఈ దిశగానే ప్రజలకు ఉపయోగపడేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని వివరించారు. భూ ఆక్రమణలు తొలగించి యజమానులకు పూర్తిస్థాయి హక్కులు కల్పించడానికి ప్రభుత్వం దృష్టి సారించింది అన్నారు.

# మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆదాయం రూ11,67,843

**వలేటివారిపాలెం : ప్రజలకి చేరువ**



వలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీ లో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తులద్వారావివిధ రూపాలలో దేవస్థానం నకు వచ్చిన ఆదాయం 11,67,843రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయకార్యనిర్వాహనాదికారిఎస్.చంద్రశేఖర్ తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ 6,850రూ,కుంకుమార్చన ద్వారా రూ18,200లు , తలనీలాలద్వారా రూ 28,975 లు,వాహన పూజలద్వారా రూ.2,160లు , ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2,40,200లు , స్థల పురాణం ద్వారా రూ.1,000లు,రూముఅద్దెలు ద్వారా రూ.35,910లు , కవర్లు ద్వారా రూ.10,500లు, లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,54,025లు,అన్న ప్రసాదముద్వారా రూ 5,65,023రూపాయలు, వివాహముల ద్వారా 5,000రూపాయలు మొత్తం 11,67,843రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. చంద్రశేఖర్ తెలిపారు.

# పార్టీని వార్డు స్థాయిలో శక్తివంతం చేద్దాంఅంజూరు తారక శ్రీనివాసుల పిలుపు

**ప్రజలకి చేరువ**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం మనందరి బాధ్యత అని వైఎస్ఆర్ సీనియర్ నాయకులు, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక్ శ్రీనివాసులు అన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు, అలాగే మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శ్రీకాళహస్తి పట్టణం 1 నుంచి 8వ వరుకు వార్డులలో పార్టీ శ్రేణులతో తారక్ శ్రీనివాసులు సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ప్రతి వార్డులో 15 కమిటీలు, ప్రతి కమిటీలో 9 మంది సభ్యులతో బలమైన వ్యవస్థను ఏర్పాటు చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని జీర్ణోజ్జీవితం చేయాలని నాయకులకు సూచనలు అందజేశారు. పట్టణంలోని మొత్తం 35 వార్డుల్లో కూడా ఇలాంటి కమిటీలు నెలాఖరుకల్లా పూర్తి చేయాలని ఆయన సూచించారు. పేదలకు అండగా ఉండే పార్టీ, బడుగు బలహీనవర్గాలకు భరోసా ఇచ్చే పార్టీ, మైనారిటీల శ్రేయస్సుకు కట్టుబడి ఉండే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ మాత్రమేనని ఈ సందర్భంగా తారక్ శ్రీనివాసులు గుర్తుచేశారు. ప్రతి కుటుంబానికి పథకాల రూపంలో అండగా నిలిచిన జగన్మోహన్ రెడ్డి గారికి బాసటగా నిలవడం ప్రతి కార్యకర్త బాధ్యత అని తెలిపారు.మహిళా విభాగాలు, విద్యార్థి విభాగాలు, యువజన విభాగాలు, మైనారిటీ విభాగాలు, బూత్ కమిటీలు, వాలంటరీ కమిటీలు, సోషియల్ మీడియా కమిటీలు ఇవన్నీ కూడా ఈ నెలాఖరుకల్లా పూర్తి కావాలని నాయకులను, కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చంద్రరాజు, పసల రమణయ్య, పసల సుమతి, శ్రీహరి సురేష్, పఠాన్ ఫరీద్, మునికృష్ణారెడ్డి, పసల కిష్టయ్య, కాయ్యూరి ఈశ్వరయ్య,



కామి వెంకటేశ్వర్లు, యుగంధర్ రెడ్డి, సుధాకర్, రమేష్, డాక్టర్ శివశంకర్, సి.ఆర్.డి ప్రభాకర్, నాగమ్మ, రాజా, పత్తి మణి, శరవణ, ఆవుల శ్రీనివాసులు, వల్లం గోపి, గాంఢ్ల ప్రకాష్, భాస్కర్ ముదిరాజ్, కమలాకర్, షేక్ అస్లాం, జయశంకర్, సుబాష్, రామచంద్రయ్య, బాల, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధిత కుటుంబానికి అండగా నిలిచినా రీచ్ గ్లోబల్ ఫౌండేషన్

**ప్రజలకి చేరువ**



కిడ్నీ సంబంధిత తీవ్ర వ్యాధితో కుటుంబం దెబ్బతిన్న పరిస్థితిలో ఉన్న శ్రీకాళహస్తి తెలుగుగంగ కాలనీకి చెందిన రేవతి కుటుంబానికి రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చేయూతగా నిలిచింది. జీవనోపాధి పూర్తిగా కోల్పోయిన ఈ కుటుంబానికి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల అందించిన సహాయం స్థానికంగా ప్రశంసలు పొందుతోంది.రేవతి భర్త మధు రెండు కిడ్నీలు పనిచేయక మంచాన పడిపోవడంతో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకుంది. ఈ విషయం తిరుపతి జిల్లా పంచాయితీ అధికారి సుశీలాదేవి దృష్టికి రావడంతో, ఆమె ద్వారా తెలుసుకున్న డాక్టర్ రమేష్ నాథ్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు.జీవనోపాధి కోసం రేవతి స్వయంగా ఇడ్లీ–దోసె అంగడి ప్రారంభించేందుకు కావలసిన స్టవ్, ఇడ్లీ కుండలు, దోసెల పెనం, పప్పులు, బియ్యం, మసాలా దినుసులు, అలాగే నెలరోజులకు సరిపడిన వంట సామాగ్రిని ఫౌండేషన్ తరఫున అందించారు.సహాయం అందుకున్న రేవతి కుటుంబం డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల మరియు సమాచారం అందించిన అధికారి సుశీలాదేవికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ మొగ్రిమేకల దేవరాజులు, సమగ్ర శిక్ష జిల్లా అధికారి డాక్టర్ సుధాకర్ నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో మైనారిటీల ఐక్యతతో చెంచయ్య నాయుడుకు ప్రత్యేక గౌరవం

**ప్రజలకి చేరువ**



శ్రీకాళహస్తి పీ.ఆర్. గెస్ట్ హౌస్‌లో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కు శ్రీకాళహస్తి ముస్లిం సహోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ కి శాలువా కప్పి, స్వీటు తినిపిస్తూ తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు.వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్‌గా మహమ్మద్ షఫీ నియమితులైనందుకు చైర్మన్ చెంచయ్య నాయుడు , అలాగే శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మైనారిటీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మైనారిటీలకు న్యాయం జరుగుతున్నందుకు సంతోషం వ్యక్తమవుతోంది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ భాష, ముస్లిం నాయకులు ఖలీల్ భాషా, జహీర్ అహ్మద్, మీర్జా, సి.ఎస్. మస్తాన్, ఐటీడీపీ నాయకులు ఖాదర్, షఫీ, మహమ్మద్ రఫీ, నయీమ్, అల్లబక్షు, ఫుజైల్, సోహైల్, ఆఫ్రిద్, అల్ల బాకష్, ఫకృద్దీన్, టౌన్ ఇర్ఫాన్, బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు, మాజీ వైస్ చైర్మన్ మిన్నల రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాదాల పోర్ట్‌లో నాణ్యత తనిఖీ చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ సూచనలు



**ప్రజలకి చేరువ**

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తులకు అందజేస్తున్న ప్రసాదాల నాణ్యతను పరిశీలిస్తూ పాలకమండలి చైర్మన్ కొట్టె సాయి ప్రసాద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆలయంలోని ప్రసాదాల పోర్టును సందర్శించిన చైర్మన్, అక్కడి సిబ్బందితో ప్రతీ అంశాన్ని స్వయంగా పరిశీలించారు.ప్రసాదాల్లో తూకం తగ్గకుండా, నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా భక్తులకు అందించాలని చైర్మన్ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. భక్తుల విశ్వాసానికి ఏమాత్రం భంగం కలగకుండా నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే ప్రసాదాలు తయారు చేసే ప్రదేశాన్ని పరిశీలించిన చైర్మన్ సాయి ప్రసాద్, అక్కడి పరిశుభ్రత, హైజిన్, శుభ్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపి అవసరమైన మార్గదర్శకాలు అందజేశారు.దేవస్థానం సేవలు మరింత మెరుగుపడేలా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని చైర్మన్ పేర్కొన్నారు.

# మైనార్టీ నాయకుడు ఆధ్వర్యంలో చైర్మన్ చెంచయ్య నాయుడు కి ప్రత్యేక గౌరవం

**ప్రజలకి చేరువ**



శ్రీకాళహస్తి పట్టణంలో మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు కు , పట్టణ మైనారిటీ అధ్యక్షుడు అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. మైనారిటీ నాయకుల సమక్షంలో జరిగిన ఈ సత్కార కార్యక్రమంలో స్థానికంగా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ ఖాదర్ బాషా, పార్లమెంట్ మైనారిటీ ప్రధాన కార్యదర్శి జీలాని బాషా, నాయకులు చాన్ బాషా, కరీం, బ్యాంకు షాజహాన్, ఆరిఫ్, ముజీబ్, సర్దార్ చాన్, జాకీర్, నూర్ తదితరులు పాల్గొని చైర్మన్ చెంచయ్య నాయుడు ని అభినందించారు.స్థానిక మైనారిటీ కార్యకర్తలు చెంచయ్య నాయుడు ప్రజాహిత నిర్ణయాలను ప్రశంసిస్తూ తమ మద్దతు వ్యక్తం చేశారు.

# కార్పొరేట్లకే లాభం, కార్మికులకు నష్టం లేబర్ కోడ్లను వ్యతిరేకించిన సీఐటీయూ

**ప్రజలకి చేరువ**




కార్మిక వర్గాల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే నిలుపుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇన్నాళ్ళూ కార్మిక సంఘాల ఒత్తిడితో లేబర్ కోడ్ల అమలులో జాప్యం చేసిన మోడీ సర్కార్ బీహార్ ఎన్నికల్లో విజయం సాధించిన తక్షణమే ఆచరణలో తీసుకొచ్చిందని పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమల్లోకి తెస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజ నాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు.కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం, ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని మండిపడ్డారు.

'సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే నిరసన, ఉల్లంఘన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, ఈశ్వరయ్య, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో చక్రేశ్వర స్వామికి 4 లక్షల వెండి కిరీటం సమర్పణ



**ప్రజలకి చేరువ**

పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో శ్రీకాళహస్తి ఆలయానికి అనుబంధంగా కొలువై ఉన్న శ్రీ చక్రేశ్వర స్వామికి 4 లక్షల రూపాయలు విలువగల వెండి కిరీటాని పట్టణానికి చెందిన వై వెంకట స్వామి యాదవ్ శనివారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా స్వామివారికి అందజేశారు ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాల అనంతరం చక్రేశ్వర స్వామికి అలంకరించారు ఈ సందర్భంగా వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆలయానికి వెండి కిరీటం అందజేయటం చాలా సంతోషంగా ఉందని స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వెంకటస్వామి యాదవ్ కుటుంబ సభ్యులు స్వప్న హరీష్ మన్నెంపల్లి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# కింగ్ డమ్ కి ఏ క్రెడిట్ వచ్చినా అతనికే..!




విజయ్ దేవరకొండ కింగ్ డమ్ సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ కాబోతుంది. యూఎస్ ప్రీమియర్స్ ఈరోజు నైట్ పడుతున్నాయి. సినిమాపై అన్నిచోట్ల భారీ హైప్ ఉంది. విజయ్ దేవరకొండ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ గా ఈ సినిమా నిలుస్తుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. సినిమా మరికొద్ది గంటల్లో రిలీజ్ ఉన్నా కూడా ఈరోజు కింగ్ డమ్ టీం ప్రెస్ మీట్ పెట్టారు. సినిమాపై మరోసారి ఆడియన్స్ లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.సినిమా గురించి వీడీ ఇప్పటికే చాలా చెప్పాడు. ఐతే లేటెస్ట్ ప్రెస్ మీట్ లో ఒక సినిమాకు డైరెక్టర్ అనే వాడే అన్నిటికీ మూలమని అన్నాడు. సినిమా మొదలైనప్పటి నుంచి ఎవరి డ్యూటీస్ వాళ్లు చేసి వెళ్తారు. కానీ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ వాళ్లని చూసుకునేది దర్శకుడు మాత్రమే. అందుకే సినిమాకు ఏ క్రెడిట్ వచ్చినా అది దర్శకుడికే అని అన్నాడు విజయ్ దేవరకొండ.అర్జున్ రెడ్డికి వచ్చిన క్రెడిట్ సందీప్ వంగాది.. గీతా గోవిందం కి వచ్చిన క్రెడిట్ బుజ్జికి.. కింగ్ దం కి వచ్చే క్రెడిట్ గౌతమ్ తిన్ననూరికే అన్నాడు విజయ్ దేవరకొండ. గౌతమ్ తో పాటు సినిమాకు కాంట్రిబ్యూట్ చేసిన అనిరుద్, నవీన్ నూలి ఇలా అందరు తమ బాధ్యత నిర్వర్తించారని అన్నాడు విజయ్ఇదే ప్రెస్ మీట్ లో ట్రైలర్ చివర్లో మాస్క్ తో కనిపించింది ఎవరు.. మేము పెద్ద హీరోని ఎక్స్ పెక్ట్ చేస్తున్నామని అడిగితే.. విజయ్ దేవరకొండ దానికి ఆన్సర్ ఇస్తూ అవును పెద్ద హీరోనే అనేశాడు. సో విజయ్ దేవరకొండ కింగ్ డమ్ లో పెద్ద హీరో క్యామియో రోల్ ఉంటుందా అనే ఎగ్జైట్ మెంట్ మొదలైంది.ఈ సినిమా ప్రమోషన్స్ విషయంలో విజయ్ చాలా కామ్ అండ్ కంపోజ్ గా ఉన్నాడు. ఎక్కడ తన పాత పద్ధతి ఫాలో అవ్వలేదు. సినిమా మీద విజయ్ ఐతే చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నట్టు తెలుస్తుంది. గౌతమ్ తిన్ననూరి జెర్సీ తర్వాత చేస్తున్న సినిమాగా కింగ్ డం మీద భారీ హైప్ ఉంది. మరి ఈ సినిమా ఏమేరకు ఆ అంచనాలను అందుకుంటుందో చూడాలి. కింగ్ డమ్ సినిమాలో భాగ్య శ్రీ హీరోయిన్ గా నటించిన విషయం తెలిసిందే. అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ కూడా కింగ్ దం కి బాగా కలిసి వచ్చేలా ఉంది.

# బర్త్‌డే వెకేషన్‌లోనూ అందాల ఆరబోత






దశాబ్ద కాలం క్రితం '1 నేనొక్కడినే' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ కృతి సనన్. ఆ సినిమా కమర్షియల్‌గా సరిగ్గా ఆడలేదు. కానీ మహేష్ బాబు, సుకుమార్‌లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. అయితే హీరోయిన్‌గా నటించిన కృతి సనన్ గురించి పెద్దగా జనాలు మాట్లాడుకోలేదు. ఆ సమయంలోనే హిందీలో చేసిన హీరో పంతీ సినిమాతో మంచి గుర్తింపు లభించింది. తెలుగులో మరోసారి దోచేయ్ అంటూ నాగ చైతన్యతో కలిసి నటించింది. తెలుగులో చేసిన రెండు సినిమాలు నిరాశ మిగల్చడంతో మళ్లీ టాలీవుడ్ వైపు చూడకుండా హిందీ సినిమాలు వరుసగా చేస్తూ వచ్చింది. హిందీలో టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచిన కృతి సనన్ సుదీర్ఘ గ్యాప్ తర్వాత ఆదిపురుష్ సినిమాతో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సీత పాత్రలో కృతి సనన్ ఆకట్టుకుంది.గత ఏడాది మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన కృతి సనన్ ఈ ఏడాది కొత్త సినిమాను ఇంకా విడుదల చేయలేదు. తేరే ఇష్క్ మే అనే సినిమాను ఈ ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో ఆమె పాత్ర కొత్తగా ఉంటుందని అంటున్నారు. కృతి అధికారికంగా మరే కొత్త సినిమాకు కమిట్ అవ్వలేదు. ఇటీవల కృతి సనన్ తన బర్త్‌డేను సన్నిహితులతో కలిసి సముద్ర మధ్యలో జరుపుకుంది. జులై 27న తన బర్త్‌డే సందర్భంగా సన్నిహితులతో వెకేషన్‌కి వెళ్లింది. అక్కడ నుంచి తిరిగి వచ్చిన తర్వాత బర్త్ డే వెకేషన్‌కి సంబంధించిన ఫోటోలను, వీడియోలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేయడంతో మరోసారి ఈమె వార్తల్లో నిలిచింది.వెకేషన్‌లో అందాల కృతి సనన్ ఎప్పటిలాగే ఆకట్టుకుంది. బర్త్‌డే వెకేషన్ ఫోటోలు అంటూ షేర్ చేసిన పలు ఫోటోల్లో కృతి సనన్ చాలా అందంగా కనిపించింది. సముద్రం మధ్యలో మరింత అందంగా కృతి కనిపిస్తుంది. ప్రైవేట్ బోట్‌లో కృతి అండ్ టీం ప్రయాణం చాలా అహ్లాదభరితంగా సాగింది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ ఫోటోలు వైరల్ అవుతున్నాయి. చాలా అందంగా ఫోటోలకు ఫోజ్‌లు ఇవ్వడం, స్పీడ్ బోట్‌తో సాహసం చేయడం కామన్ విషయం. కానీ కృతి బోట్ లోనూ వర్కౌట్‌లు చేసింది. ఆ వీడియోను కూడా షేర్ చేసింది. కిందకు వంగి డంబెల్స్‌ను లిఫ్ట్ చేస్తున్న వీడియోను షేర్ చేసిన కృతి సనన్ అందరి దృష్టిని ఆకర్షించింది. కొందరు అక్కడకు వెళ్లినా వర్కౌట్ మానలేదా అంటూ కామెంట్ చేస్తే, మరికొందరు నీ పట్టుదలకు హ్యాట్సాఫ్ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.జేపీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ చేసిన కృతి సనన్ ఫ్యాషన్ మోడల్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. బరేలీ కి బర్ఫీ, లుకా చుప్పి సినిమాలు ఆమె బాలీవుడ్ కెరీర్ స్పీడ్ అందుకునేలా చేశాయి. ఈమె నటించిన దిల్ వాలే, హౌస్ ఫుల్ సినిమాలు భారీ వసూళ్లు సాధించడంతో వెనక్కి తిరిగి చూసే అవకాశం రాలేదు. ముఖ్యంగా ఈమె నటించిన మిమి సినిమా 2021లో విడుదలై జాతీయ చలనచిత్ర ఉత్తమ నటి అవార్డును తెచ్చి పెట్టింది. అదే సినిమాకు ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డును కూడా కృతి సనన్ అందుకుంది. ఆ సినిమాలో సరోగేట్ మదర్ పాత్రలో నటించడం ద్వారా నటనకు మంచి ఆస్కారం లభించింది. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఎలాంటి పాత్రలు అయినా చేసేందుకు కృతి రెడీ అంటుంది.

# వార్ 2లో రొమాంటిక్ లవ్.. ప్రోమోతోనే హింట్ ఇచ్చారుగా..



ఇండియన్ సినిమా ప్రపంచంలో సరికొత్త రికార్డుల కోసం సిద్ధమవుతున్న భారీ బడ్జెట్ మల్టీ స్టారర్ యాక్షన్ థ్రిల్లర్ "వార్ 2" బజ్ రోజు రోజుకూ పెరుగుతోంది. బాలీవుడ్ మోస్ట్ హ్యాండ్సమ్ హీరో హృతిక్ రోషన్, టాలీవుడ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ కలయికలో వస్తున్న ఈ ప్రెస్టీజియస్ మూవీ ఆగస్టు 14న వరల్డ్ వైడ్ థియేటర్లలో సందడి చేయబోతోంది. ఈ సినిమాలో గ్లామరస్ హీరోయిన్ కియారా అద్వానీ కీలక పాత్రలో కనిపించనుండగా, బ్రహ్మాస్త్ర చిత్ర దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించాడు. భారీ బజ్ తో సినిమాకు సంబంధించి రిలీజ్ అవుతున్న ప్రతి అప్డేట్ ట్రెండింగ్ అవుతోంది. ఇక రొమాంటిక్ సాంగ్ ప్రోమో కూడా రిలీజ్ చేశారు.ఇప్పుడు ఈ బజ్ ను మరో లెవెల్ కు తీసుకెళ్లింది వార్ 2 ఫస్ట్ సింగిల్ ప్రోమో. "ఊపిరి ఊయలగా..." అంటూ విడుదలైన ఈ పాట ప్రోమో వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పాట ట్యూన్ వినగానే యూత్ లోనూ, అభిమానుల్లోనూ కొత్త ఎగ్జయిట్‌మెంట్ కనిపిస్తోంది. సంగీత దర్శకుడు ప్రీతమ్ కాంపోజ్ చేసిన ఈ మెలోడి సాంగ్ యాక్షన్ హంగామా మధ్యలో మంచి రొమాన్స్ ఉండబోతోందని ట్రెండ్ ఎక్కేసింది.ఇప్పటికే ట్రైలర్ తో పెద్ద ఎత్తున క్యూరియాసిటీ క్రియేట్ చేసిన వార్ 2 టీమ్, ఇప్పుడు ఫస్ట్ సింగిల్ తో ప్రమోషన్ వేగం పెంచింది. ఈ పాటలో హృతిక్ స్క్రీన్ ప్రెజెన్స్, కియారా గ్లామర్ హైలైట్ కానున్నాయన్న టాక్. ముఖ్యంగా కియారా బికినీ లుక్ కూడా ట్రెండ్ అయ్యే అవకాశం కనిపిస్తోంది. ఇక రేపు విడుదలయ్యే ఫుల్ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి.ఈ సినిమా గురించి మాట్లాడుకుంటే, కాస్టింగ్ రెమ్యునరేషన్ కూడా టాక్ ఆఫ్ ది టౌన్ అయింది. ఇండస్ట్రీ రిపోర్ట్స్ ప్రకారం ఎన్టీఆర్ రూ.60 కోట్లు, హృతిక్ రూ.48 కోట్లు, కియారా అద్వానీ రూ.15 కోట్లు, దర్శకుడు అయాన్ ముఖర్జీ రూ.35 కోట్లు తీసుకున్నట్టు వినిపిస్తోంది. అంటే కేవలం ఈ నలుగురికి రూ.150 కోట్ల పైనే వెచ్చించారు. మొత్తం సినిమాకు రూ.500 కోట్ల భారీ బడ్జెట్‌తో రూపొందిస్తున్నారు.ఈ ప్రాజెక్ట్ తెలుగులో కూడా ఎక్కడా తగ్గకుండా మార్కెట్ పెంచుకుంటోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత నాగ వంశీ, తెలుగు హక్కులు రూ.80 కోట్లకు దక్కించుకున్నారు. బాలీవుడ్ నుంచి ఈ రేంజ్‌లో హక్కులు అమ్ముడయ్యే ట్రెండ్‌ని వార్ 2 మరోసారి ప్రూవ్ చేసింది.వార్ 2 విడుదల తేదీ కూడా ఆసక్తికరంగా మారింది. అదే రోజున రజినీకాంత్ 'కూలీ' కూడా థియేటర్లలో రిలీజ్ కాబోతుండడంతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ సినిమాల మధ్య వార్ ప్రారంభం కానుంది. ఇది కేవలం రెండు సినిమాల పోటీ మాత్రమే కాదు, బాలీవుడ్-సౌత్ ఇండస్ట్రీలు, స్టార్ హీరోల ఫ్యాన్స్ మధ్య సవాల్. అటు కూలీ పాటలు ఇప్పటికే పెద్ద హిట్ అయితే, ఇటు వార్ 2 మొదటి సింగిల్ ప్రోమో ఆడియన్స్‌ను బాగా ఆకట్టుకునే ఛాన్స్ ఉంది. ఇక ఫైనల్ గా, ఏ సినిమా బాక్సాఫీస్‌ను స్థాయిలో షేక్ చేస్తుందో చూడాల్సిందే.



# సంజూ భాయ్ ఆస్తులు, వ్యాపారాలు గురించి ఈ విషయాలు తెలుసా?

బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ ఇండియన్ సినిమా ఇండస్ట్రీలోనూ తనదైన ముద్ర వేసిన స్టార్ సంజయ్ దత్. ఈయన కెరీర్ ఆరంభంలో హిందీ సినిమాలకు పరిమితం అయ్యారు. ఆ సమయంలోనూ సంజయ్ దత్ గురించి సౌత్‌లో ప్రముఖంగా చర్చ జరిగేది. ఆయనకు సంబంధించిన కొన్ని వివాదాస్పద విషయాలు, సినిమాలు జాతీయ స్థాయిలో చర్చ జరిగిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందుకే ఆయన దేశ వ్యాప్తంగా సుపరిచితుడు అయ్యాడు. ఇప్పుడు ఆయన సౌత్‌లోనూ వరుస సినిమాలు చేస్తున్నాడు. తెలుగు, తమిళ్, కన్నడ సినిమాల్లో ఈయన నటిస్తున్న కారణంగా పాన్ ఇండియా సీనియర్ స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కమ్ విలన్ అంటూ ఆయన్ను ఇండస్ట్రీ వర్గాల వారు, మీడియా సర్కిల్స్ వారు పిలుస్తున్నారు. ఆయన ఈ వయసులోనూ కొత్త అభిమానులను సొంతం చేసుకుంటున్నాడు.సంజయ్ దత్ తాజాగా తన బర్త్‌డేను జరుపుకున్నారు. ఆ సందర్భంగా ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న 'రాజాసాబ్' సినిమాలోని ఆయన లుక్‌ను రివీల్ చేయడం జరిగింది. చనిపోయి దెయ్యంగా మారిన ప్రభాస్ తాత పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడు. సినిమాకు అత్యంత కీలక పాత్రలో సంజయ్ దత్ కనిపించబోతున్నాడని ఇప్పటికే మేకర్స్ చెప్పకనే చెప్పారు. ఆ మధ్య ఈయన నటించిన డబుల్ ఇస్మార్ట్ శంకర్ నిరాశ మిగిల్చినా అందులోని పాత్ర గురించి ఇప్పటికీ చర్చ జరుగుతూనే ఉంది. తప్పకుండా సంజయ్ దత్ మరోసారి ఆకట్టుకుంటాడు అనే విశ్వాసంను అభిమానులు, ముఖ్యంగా తెలుగు ప్రేక్షకులు విశ్వసిస్తున్నారు. ఆ పాత్ర సంజయ్ దత్ చేయడం వల్ల సినిమా వెయిట్ పెరిగిందని మారుతి పలు సార్లు అన్నాడు.కొన్ని కారణాల వల్ల జైలు జీవితం గడిపిన సంజయ్ దత్ ఆస్తుల విషయం చాలా మందికి తెలియదు. ఆయన ఇప్పుడు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వరుస సినిమాలు చేస్తున్నాడని, సౌత్ సినిమాలు చేస్తే ఎక్కువ డబ్బు వస్తుందని ఇక్కడ చేస్తున్నాడని అనుకుంటున్నారు. కానీ ఆయన ఆస్తులు వందల కోట్లలో ఉంటాయని బాలీవుడ్ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయన కేవలం నటనపై మాత్రమే దృష్టి పెట్టకుండా వ్యాపారాలపైనా దృష్టి పెట్టారు. ఆయన పూర్తి స్థాయిలో వ్యాపారాలు చేయకున్నా సహ భాగస్వామిగా కొన్ని కంపెనీలు, కొన్ని సంస్థలు నడుస్తున్నాయి. వాటి ద్వారా భారీ మొత్తంలో సంజయ్ దత్ సంపాదిస్తున్నాడు అని బాలీవుడ్ వర్గాల వారు అంటూ ఉంటారు. ఆయన లైఫ్ స్టైల్ మాత్రం చాలా సింపుల్‌గా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగిస్తూ ఉంటుంది.సౌత్‌లో సంజయ్ దత్ ప్రస్తుతం ఒక్కో సినిమాకు రూ.10 కోట్ల నుంచి రూ.15 కోట్ల పారితోషికం అందుకుంటున్నాడు. అంతే కాకుండా డాన్ టౌన్, కార్టెల్ అండ్ బ్రదర్స్, సైబర్ మీడియా ఇండియా కంపెనీల్లో సంజయ్ దత్‌కి భాగస్వామ్యం ఉంది. సంజయ్ సొంతంగా ఒక విస్కీ బ్రాండ్‌ను కొనసాగిస్తూ ఉన్నాడు. దానికి మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది, దాని ధర రూ.1500 లు. ముంబైలోని ఖరీదైన ఏరియాలో సంజయ్ దత్‌కి ఆస్తులు ఉన్నాయి. ముఖ్యంగా చాలా ఖరీదైన ఇల్లు ఉంది. దత్ కి దుబాయ్‌లోనూ, మరో రెండు మూడు దేశాల్లోనూ ఆస్తులు ఉన్నాయని టాక్ ఉంది. ఆ విషయమై ఆయన ఎప్పుడూ క్లారిటీ ఇవ్వలేదు. అంతే కాకుండా కోట్ల విలువ చేసే కార్లు తన గ్యారేజ్‌లో ఉన్నాయి.అభిరుచితో సంజయ్ దత్ సేకరించిన వాచ్ ల ఖరీదు దాదాపుగా రెండున్న కోట్ల నుంచి మూడు కోట్ల వరకు ఉంటుందని బాలీవుడ్‌లో టాక్ ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే సంజయ్ దత్ గురించి చాలా విషయాలు ఉన్నాయి. ఆయన ఆర్థికంగా చాలా స్ట్రాంగ్‌గా ఉన్నారు, నటనపై ఆసక్తితో మాత్రమే ఆయన నటిస్తున్నారు.

# గోవాలో 90 S స్టార్స్ రీయూనియన్ సౌండ్!

ఇప్పటి వరకు మన ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో సీనియర్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు ప్రతి ఏడాది రీయూనియన్ పార్టీ నిర్వహించడం పెద్ద ట్రెండ్‌గా మారిపోయింది. ప్రతిసారి వేర్వేరు ప్రదేశాల్లో ఈ వేడుక జరుగుతుంది. చిరంజీవి, వెంకటేశ్, బాలకృష్ణ, నాగార్జున, మోహన్‌లాల్, సుమలత, శరత్‌కుమార్, రషిక, ఇలా అనేకమంది సినీ ప్రముఖులు పాల్గొంటుంటారు.ఇప్పుడు ఇదే ట్రెండ్‌ను ఫాలో అవుతూ, 90ల నుంచి 2000ల మధ్య కేరియర్ ప్రారంభించిన ప్రముఖ నటీనటులు ఇటీవల గోవాలో ఒక స్పెషల్ రీయూనియన్ నిర్వహించారు. ఈ రీయూనియన్ ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి.ఈ వేడుకలో ప్రముఖ నటులు జగపతిబాబు, శ్రీకాంత్, దర్శకులు కెఎస్ రవికుమార్, శంకర్, ప్రభుదేవా, మోహనరాజా, లింగుస్వామి, హీరోయిన్స్ మహేశ్వరి, సిమ్రన్, మీనా, ఊహా, సంగవి, మాళవిక, రీమా సేన్, శివా రంజనీ తదితరులు పాల్గొన్నారు. అందరూ తమ తమ జీవితాల్లో ఎంతో బిజీగా ఉన్నప్పటికీ, ఈ పార్టీకి హాజరై గొప్పగా ఎంజాయ్ చేశారు.బీచ్ వద్ద రిలాక్స్ అవుతూ, సూర్యాస్తమయం చూసుకుంటూ, యాట్ రైడ్స్ చేస్తూ సెల్ఫీలతో మధుర జ్ఞాపకాలను రీకాల్చుకున్నారు. వీరి హ్యాపీ మోమెంట్స్ ఫోటోలు చూసిన ప్రతీ ఒక్కరూ ఒకసారి ఆ నాటి గోల్డెన్ డేస్ గుర్తు చేసుకున్నారు. సోషల్ మీడియాలో ఈ ఫోటోలు షేర్ చేయడంతో నెట్‌లో వైరల్‌గా మారాయి. 90లలో చిన్న తెర నుంచి పెద్ద తెరకు వచ్చిన ఈ సెలెబ్రిటీలు ఇప్పుడు మళ్లీ కలిసి సందడి చేయడం ఫ్యాన్స్‌ను చాలా హ్యాపీగా చేసింది.ఈ ఫోటోలు చూసిన పలువురు ప్రేక్షకులు, "మళ్లీ వీరందరూ కలిసి ఏదైనా సినిమా చేయాలి", "మీ కెమిస్ట్రీను మరోసారి వెండితెరపై చూడాలని ఉంది" అంటూ కామెంట్లు పెడుతున్నారు. యథార్థంగా చెప్పాలంటే, 90ల తరం సినీ అభిమానులకు, ఈ సెలెబ్రిటీలకు మళ్లీ కలిసే అవకాశం చాలా అరుదుగా లభిస్తుంది. కానీ గోవాలో జరిగిన ఈ రీయూనియన్ వీళ్లందరికీ కొత్త ఎనర్జీ ఇచ్చినట్టైంది.

